
డిసెంబరు 2023

# చైతన్యం

సంకల్ప బలం

రు.20/- సామాజిక విలువల మాసపత్రిక




I&PR
I&PR





# చైతన్యం
సంకల్ప బలం


సామాజిక విలువల మాస పత్రిక

డిసెంబరు 2023

వ్యవస్థాపక సంపాదకురాలు

తీగవరపు శాంతి

సంపుటి -13 సంచిక - 3


## ఈ సంచికలో....


సంపాదకీయం 4

తెలంగాణ 2023 ఎన్నికల ఫలితాలు
కాంగ్రెస్ పార్టీ 6

తెలంగాణ 2023 ఎన్నికల ఫలితాలు
బి ఆర్ ఎస్ పార్టీ 28

తెలంగాణ 2023 ఎన్నికల ఫలితాలు 40
బి జె పి & ఎమ్ ఐ ఎమ్ పార్టీ

తప్పు చేశానా 41

సుబ్రహ్మణ్య షష్టి 44

సాహితీ విశారదుడు 49
గన్నమరాజు గిరిజా మనోహర్ బాబు



రచనలలోని అభిప్రాయాలు రచయితలవి మాత్రమే. పత్రిక యాజమాన్యానికి ఎటువంటి సంబంధమూ లేదు.

అభినందన మందార మాల -- కొత్త ప్రభుత్వానికి

## ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్ రెడ్డి

ఎన్నికల బరిలో విజయం సాధించి, ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సీఎం అనుముల రేవంత్ రెడ్డికి, మంత్రులకు అభినందనలు అందజేస్తోంది చైతన్యం సంకల్పబలం.

తెలంగాణ ఏర్పడిన తరువాత రెండవ ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో గవర్నర్ తమిళిసై ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. తర్వాత మంత్రుల చేత కూడా తమిళిసై సౌందరరాజన్ ప్రమాణ స్వీకారం చేయించారు. తరువాత డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చేత ప్రమాణ స్వీకారం చేయించారు.

మంత్రులుగా ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు ప్రమాణ స్వీకారం చేశారు. ఆ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ, కాంగ్రెస్ నేతలు, ఇతర పార్టీలకు చెందిన ముఖ్య నేతలు, కాంగ్రెస్ కార్యకర్తల కేరింతల, చప్పట్ల, జై జై నినాదాల మధ్య రేవంత్ రెడ్డి, మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక తో పాటు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మాజీ సీఎంలు, సీనియర్ నేతలు పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున కాంగ్రెస్ ముఖ్య నేతలు, కార్యకర్తలు తరలి వచ్చారు. అంతే కాదు తెలంగాణా ప్రజలకు రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారానికి రావాల్సిందిగా ప్రత్యేక ఆహ్వానం గా లేఖ వ్రాసారు. దీంతో ఎల్బీ స్టేడియం పరిసరాల్లో తెలంగాణ ప్రజలతో కూడిన, ఎంతో మంది పెద్దలతో సందడి వాతావరణం నెలకొంది.

## ఆరు గ్యారంటీలపైనే రేవంత్ రెడ్డి తొలి సంతకం

తెలంగాణ నూతన సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం రేవంత్ రెడ్డి రెండు దస్త్రాలపై సంతకాలు చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారంటీల దస్త్రం పైనే తొలి సంతకం చేశారు. ఆ తర్వాత దివ్యాంగురాలు రజనికి ఉద్యోగ నియామక ఉత్తర్వులపై రెండో సంతకం చేశారు. ఆ విధంగా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో నాంది పలికారు.

## నూతన ముఖ్యమంత్రి సీఎం రేవంత్ తొలి ప్రసంగం

ఎల్బీ స్టేడియంలో ముఖ్య మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత తొలి సారి రేవంత్ రెడ్డి ప్రజలనుద్దేశించి ఇలా ప్రసంగించారు... తెలంగాణ ప్రజలకు ఇవాళే స్వేచ్ఛ లభించిందని, ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేందుకు ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటుతో పాటు ఇక అంతటా సమానాభివృద్ధి సాధ్యం. తెలంగాణ ఆషామాషీగా ఏర్పడిన రాష్ట్రం కాదు. పోరాటాలతో, త్యాగాలు పునాదులుగా ఏర్పడిన రాష్ట్రం తెలంగాణ. పదేళ్లుగా నిరంకుశత్వాన్ని రాష్ట్ర ప్రజలు మౌనంగా భరించారు. ఇప్పటికే ప్రగతి భవన్ ముందున్న ఇనుప కంచెలు బద్దలుకొట్టించాం. సంక్షేమం, అభివృద్ధి రాష్ట్రంగా తెలంగాణాను తీర్చిదిద్దుదాం. ప్రగతి భవన్ ను జ్యోతిరావు పూలె ప్రజా భవన్ గా నామకరణం చేసాం. శుక్రవారం ఉదయం 10 గంటలకు జ్యోతిరావు పూలే ప్రజా భవన్ లో ప్రజా దర్బార్ నిర్వహిస్తాం. మీ బిడ్డగా, మీ సోదరుడిగా మీ బాధ్యతలను నేను నిర్వహిస్తాను. మేము పాలకులం కాదు, సేవకులం. కార్యకర్తల కష్టాన్ని, శ్రమను గుర్తు పెట్టుకుంటా. పదేళ్లు కష్టపడిన కార్యకర్తలను గుండెల్లో పెట్టి చూసుకుంటా. విద్యార్థి, అమర వీరుల కుటుంబాలకు న్యాయం చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు.

తెలంగాణ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్ రెడ్డిని ప్రధాని మోదీ అభినందించారు. రాష్ట్ర అభివృద్ధికి, అక్కడ సంక్షేమానికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇస్తున్నా అంటూ ప్రధాని తన ట్విట్టర్ లో పోస్ట్ చేశారు. రేవంత్ రెడ్డికి ఎంతో మంది మంత్రులు, ముఖ్యులు, అభి-

మానులు అభినందనలు తెలియజేశారు.

సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన భేటీ అయిన కేబినెట్

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరింది. ఈ నేపథ్యం లో సాయంత్రం సచివాలయంలో 11 మంది రాష్ట్ర మంత్రి వర్గం తొలి సమావేశం జరిగింది. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రి వర్గం భేటీ అయి, పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. తొలి కేబినెట్ సమావేశం ముగిసిన అనంతరం రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్మీ బాబు మీడియాతో మాట్లాడారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సహాయాన్ని రూ.10 లక్షల వరకు పెంపు హామీలను సోనియా పుట్టిన రోజు సందర్భంగా అమల్లోకి తీసుకు వస్తామని వెల్లడించారు. ఆ రెండు గ్యారంటీలపై ఆయా శాఖల అధికారులతో సీఎం శుక్రవారం చర్చిస్తారని చెప్పారు. 2014 నుంచి 2023 డిసెంబర్ 7 వరకు ఏ శాఖలో ఎన్ని నిధులు ఖర్చు పెట్టారు... దేనికి ఖర్చు చేశారు.. వాటి ప్రయోజనాలు ప్రజలకు ఎంత వరకు చేరువయ్యాయనే దానిపై శ్వేతపత్రం విడుదల చేయాలని భావిస్తున్నాం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై తెలంగాణా ప్రజలకు తెలియజేసే విధంగా అన్ని వివరాలతో కూడిన అన్ని అంశాలను తెలియజేయాలని అధికారులను కోరాం అన్నారు. తొలుత రెండు గ్యారంటీలను అమలు చేయడానికి రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి శ్రీధర్ అన్నారు. రాష్ట్రంలో కరెంటు 24 గంటలు ఇవ్వాలని, ఇలాగ కొన్ని విషయాలను చర్చించాం అని అన్నారు. అలాగే రైతులకు పెట్టుబడి సాయంపై కేబినెట్ లో చర్చించాం అని, అన్ని వివరాలను అందజేయాలని ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించామని అన్నారు.

తెలంగాణలో విద్యుత్ పరిస్థితిపై సీఎం కీలక ఆదేశాలు

తెలంగాణలో విద్యుత్ పరిస్థితి గందరగోళంగా ఉందని రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. జరిగిన మంత్రివర్గ భేటీలో విద్యుత్ పై జరిగిన చర్చలో రేవంత్ రెడ్డి పలు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో విద్యుత్ పరిస్థితిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని సీఎం ఆదేశించినట్లు తెలుస్తోంది. శుక్రవారం జరిగే సమీక్షకు, సీఎండీలను పిలవాలని అధికారులను ఆదేశించినట్లు, విద్యుత్ పంపిణీ సంస్థల సీఎండీ లపై చర్యలు తీసుకునే అవకాశం ఉందా? అని ప్రశ్నించినట్లు తెలుస్తోంది. అధికారులు సమర్థవంతంగా పనిచేయకపోతే, ప్రభుత్వానికి ఇబ్బందులు వస్తాయని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది.

శుక్రవారం ఉదయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా భవన్ లో సమస్యలతో వచ్చిన ప్రజల సమస్యలను తెలుసుకొని, వారితో అభిమానంగా మాట్లాడి, పరిష్కరిస్తానని చెప్పడంతో, ప్రజలు ఆనంద భరితులయ్యారు. శనివారం తెలంగాణలో నివసిస్తున్న, తెలంగాణ ప్రాంతం మేరకు, స్త్రీలకు పల్లె, మెట్రో ఉచిత బస్సు సర్వీసులను మధ్యాహ్నం ప్రారంభిస్తారు. వీటికి అయ్యే ఖర్చు RTC కి తెలంగాణ ప్రభుత్వం చెల్లిస్తుంది.

ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలతో ప్రజలు ఎంతో ఆశతో ఓటు వేసి కాంగ్రెస్ ను గెలిపించారు. అలాగే ప్రమాణ స్వీకారం రోజు కూడా సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన ప్రసంగం, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తానని చెప్పడంతో ప్రజల మనస్సును దోచుకున్నారనడంలో సందేహం లేదు. ముఖ్యంగా ప్రజా భవన్, ప్రజలకు స్వాగతం పలుకుతుందని చెప్పడంతో ఎంతో ఆనందభరితులయ్యారు. చేతల రూపంలో ప్రజల సమస్యలను పరిష్కరించి, మనం చైతన్యం సంకల్పబలం ద్వారా ఎప్పుడూ కోరుకునే రామ రాజ్యం తీసుకువస్తారని ఆశిస్తూ, ఆ శక్తిని, ఆ బుద్ధిని 5 సంవత్సరాలు భగవంతుడు వారికందరికీ ఇవ్వాలని, ప్రజలు కూడా దుర్బుద్ధికి, దురాశకు పోకుండా, ధర్మ పరిరక్షణలో ప్రభుత్వంతో అడుగులు వేయాలని, ఉచిత పథకాల మీద మోజు కాకుండా, దేశ అభివృద్ధికే ప్రభుత్వానికి సహకరించాలని కోరుకుంటూ ..



సర్వేజనా: సుఖినోభవంతు

తీగవరపు శాంతి

# 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు

## కాంగ్రెస్ పార్టీ

### కవ్వంపల్లి సత్యనారాయణ



నియోజక వర్గం : మానకొండూరు (ఎస్సీ)

జిల్లా : కరీంనగర్

మెజారిటీ ఓట్లు : 32365

సమీప ప్రత్యర్థి : రసమయి బాలకిషన్

### మేడిపల్లి సత్యం



నియోజక వర్గం : చొప్పదండి (ఎస్సీ)

జిల్లా : కరీంనగర్

మెజారిటీ ఓట్లు : 37439

సమీప ప్రత్యర్థి : సుంకె రవిశంకర్

## తుమ్మల నాగేశ్వరరావు



నియోజక వర్గం : ఖమ్మం

జిల్లా : ఖమ్మం

మెజారిటీ ఓట్లు : 49381

సమీప ప్రత్యర్థి : పువ్వాడ అజయ్ కుమార్

---

## పొంగులేటి శ్రీనివాస రెడ్డి



నియోజక వర్గం : పాలేరు

జిల్లా : ఖమ్మం

మెజారిటీ ఓట్లు : 56650

సమీప ప్రత్యర్థి : కందాళ ఉపేందర్ రెడ్డి

---

## మల్లు భట్టి విక్రమార్క



నియోజక వర్గం : మధిర (ఎస్సీ)

జిల్లా : ఖమ్మం

మెజారిటీ ఓట్లు : 35452

సమీప ప్రత్యర్థి : లింగాల కమల్ రాజు

# మాలోతు రాందాస్



నియోజక వర్గం : వైరా (ఎస్సీ)

జిల్లా ఖమ్మం

మెజారిటీ ఓట్లు : 33045

సమీప ప్రత్యర్థి : బానోతు మదన్ లాల్

---

# మట్టా రాగమయి



నియోజక వర్గం : సత్తుపల్లి (ఎస్సీ)

జిల్లా : ఖమ్మం

మెజారిటీ ఓట్లు : 10440

సమీప ప్రత్యర్థి : సండ్ర వెంకట వీరయ్య

---

# జి మధుసూదన్ రెడ్డి



నియోజక వర్గం : దేవరకద్ర

జిల్లా : మహబూబ్ నగర్

మెజారిటీ ఓట్లు ; 1392

సమీప ప్రత్యర్థి : ఆల వెంకటేశ్వర రెడ్డి

## అనిరుధ్ రెడ్డి



నియోజక వర్గం : జడ్చర్ల

జిల్లా : మహబూబ్ నగర్

మెజారిటీ ఓట్లు : 15171

సమీప ప్రత్యర్థి : సి. లక్ష్మా రెడ్డి

## యెన్నం శ్రీనివాస రెడ్డి



నియోజక వర్గం : మహబూబ్ నగర్

జిల్లా : మహబూబ్ నగర్

మెజారిటీ ఓట్లు

సమీప ప్రత్యర్థి : వి. శ్రీనివాస్ గౌడ్

## మైనంపల్లి రోహిత్



నియోజక వర్గం : మెదక్

జిల్లా : మెదక్

మెజారిటీ ఓట్లు : 10157

సమీప ప్రత్యర్థి : పద్మా దేవేందర్ రెడ్డి

## నేనావత్ బాలూ నాయక్



నియోజక వర్గం : దేవరకొండ (ఎస్సీ)

జిల్లా : నల్గొండ

మెజారిటీ ఓట్లు

సమీప ప్రత్యర్థి : రమావత్ రవీంద్రకుమార్

---

## కుందూరు జైవీర్ రెడ్డి



నియోజక వర్గం : నాగార్జునసాగర్


జిల్లా : నల్గొండ

మెజారిటీ ఓట్లు : 55849

సమీప ప్రత్యర్థి : నోముల భగత్

---

## బత్తుల లక్ష్మా రెడ్డి




నియోజక వర్గం : మిర్యాలగూడ

జిల్లా : నల్గొండ

మెజారిటీ ఓట్లు : 48782

సమీప ప్రత్యర్థి : నల్లమోతు భాస్కరరావు

## కోమటిరెడ్డి వెంకటరెడ్డి



నియోజక వర్గం : నల్గొండ

జిల్లా : నల్గొండ

మెజారిటీ ఓట్లు : 54332

సమీప ప్రత్యర్థి : కంచర్ల భూపాల్ రెడ్డి

---

## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



నియోజక వర్గం : మునుగోడు

జిల్లా : నల్గొండ

మెజారిటీ ఓట్లు : 40590

సమీప ప్రత్యర్థి ; కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

---

## వేముల వీరేశం



నియోజక వర్గం : నకిరేకల్ (ఎస్సీ)

జిల్లా : నల్గొండ

మెజారిటీ ఓట్లు : 68839

సమీప ప్రత్యర్థి : చిరుమర్తి లింగయ్య

## రేకులపల్లి భూపతి రెడ్డి



నియోజక వర్గం : నిజామాబాద్ (రూరల్)

జిల్లా : నిజామాబాద్

మెజారిటీ ఓట్లు : 21963

సమీప ప్రత్యర్థి : బాజిరెడ్డి గోవర్ధన్

---

## పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి



నియోజక వర్గం : బోధన్

జిల్లా : నిజామాబాద్

మెజారిటీ ఓట్లు : 3062

సమీప ప్రత్యర్థి : మహ్మద్ షకీల్ అమీర్

---

## కె శంకరయ్య



నియోజక వర్గం : షాద్ నగర్

జిల్లా : రంగారెడ్డి

మెజారిటీ ఓట్లు

సమీప ప్రత్యర్థి : ఎల్గనమోని అంజయ్య యాదవ్

## కసిరెడ్డి నారాయణరెడ్డి



నియోజక వర్గం : కల్వకుర్తి

జిల్లా : రంగారెడ్డి

మెజారిటీ ఓట్లు : 5410

సమీప ప్రత్యర్థి : తల్లోజు ఆచారి

---

## మల్ రెడ్డి రంగారెడ్డి



నియోజక వర్గం : ఇబ్రహీంపట్నం

జిల్లా : రంగారెడ్డి

మెజారిటీ ఓట్లు : 36700

సమీప ప్రత్యర్థి : మంచిరెడ్డి కిషన్ రెడ్డి

---

## పాయం వెంకటేశ్వర్లు



నియోజక వర్గం : పినపాక (ఎస్టీ)

జిల్లా : భద్రాద్రి కొత్తగూడెం

మెజారిటీ ఓట్లు : 34506

సమీప ప్రత్యర్థి : రేగా కాంతారావు

## ఆదినారాయణరావు



నియోజక వర్గం : అశ్వారావుపేట (ఎస్టీ)

జిల్లా : భద్రాద్రి కొత్తగూడెం

మెజారిటీ ఓట్లు : 29030

సమీప ప్రత్యర్థి : మెచ్చా నాగేశ్వరరావు

---

## కోరం కనకయ్య



నియోజక వర్గం : ఇల్లెందు (ఎస్టీ)

జిల్లా : భద్రాద్రి కొత్తగూడెం

మెజారిటీ ఓట్లు : 57309

సమీప ప్రత్యర్థి : బానోతు హరిప్రియ నాయక్

---

## అడ్లూరి లక్ష్మణ్ కుమార్



నియోజక వర్గం : ధర్మపురి (ఎస్సీ)

జిల్లా : జగిత్యాల

మెజారిటీ ఓట్లు : 22039

సమీప ప్రత్యర్థి : కొప్పుల ఈశ్వర్

## యశస్విని మామిడాల



నియోజక వర్గం : పాలకుర్తి

జిల్లా : జనగామ

మెజారిటీ ఓట్లు : 47634

సమీప ప్రత్యర్థి : ఎర్రబెల్లి దయాకరరావు

---

## గండ్ర సత్యనారాయణరావు



నియోజక వర్గం : భూపాలపల్లి

జిల్లా : జయశంకర్ భూపాలపల్లి

మెజారిటీ ఓట్లు : 52699

సమీప ప్రత్యర్థి : గండ్ర వెంకటరమణా రెడ్డి

---

## తోట లక్ష్మీకాంతరావు



నియోజక వర్గం : జుక్కల్ (ఎస్సీ

జిల్లా : కామారెడ్డి

మెజారిటీ ఓట్లు : 1152

సమీప ప్రత్యర్థి : హన్మంతు షిండే

## మదన్ మోహన్ రావు



నియోజక వర్గం : ఎల్లారెడ్డి

జిల్లా : కామారెడ్డి

మెజారిటీ ఓట్లు : 24001

సమీప ప్రత్యర్థి : జాజిల సురేందర్

---

## డాక్టర్ మురళీ నాయక్



నియోజక వర్గం : మహబూబాబాద్ (ఎస్టీ)

జిల్లా : మహబూబాబాద్

మెజారిటీ ఓట్లు : 50171

సమీప ప్రత్యర్థి : బానోతు శంకర్ నాయక్

---

## రామచంద్రు నాయక్



నియోజక వర్గం : డోర్నకల్ (ఎస్టీ)

జిల్లా : మహబూబాబాద్

మెజారిటీ ఓట్లు : 53131

సమీప ప్రత్యర్థి : డి ఎస్ రెడ్యా నాయక్

# గడ్డం వినోద్

నియోజక వర్గం : బెల్లంపల్లి (ఎస్సీ)

జిల్లా : మంచిర్యాల

మెజారిటీ ఓట్లు : 36878

సమీప ప్రత్యర్థి : దుర్గం చిన్నయ్య



---

# కొక్కిరాల ప్రేమసాగరరావు

నియోజక వర్గం : మంచిర్యాల

జిల్లా : మంచిర్యాల

మెజారిటీ ఓట్లు : 66116

సమీప ప్రత్యర్థి : వెరబెల్లి రఘునాథరావు



---

# గడ్డం వివేక్

నియోజక వర్గం : చెన్నూరు

జిల్లా : మంచిర్యాల

మెజారిటీ ఓట్లు : 37515

సమీప ప్రత్యర్థి : బాల్క సుమన్



## జూపల్లి కృష్ణారావు



నియోజక వర్గం : కొల్లాపూర్

జిల్లా : నాగర్ కర్నూల్

మెజారిటీ వోట్లు : 29931

సమీప ప్రత్యర్థి : బీరం హర్షవర్ధన్ రెడ్డి

---

## సి హెచ్ . వంశీకృష్ణ



నియోజక వర్గం : అచ్చంపేట (ఎస్సీ)

జిల్లా : నాగర్ కర్నూల్

మెజారిటీ వోట్లు : 49326

సమీప ప్రత్యర్థి : గువ్వల బాలరాజు

---

## కూచకుళ్ళ రాజేశ్ రెడ్డి




నియోజక వర్గం : నాగర్ కర్నూల్

జిల్లా : నాగర్ కర్నూల్

మెజారిటీ వోట్లు : 5248

సమీప ప్రత్యర్థి : మర్రి జనార్దన్ రెడ్డి

# వెడ్మ బొజ్జు



నియోజక వర్గం : ఖానాపూర్ (ఎస్టీ)

జిల్లా : నిర్మల్

మెజారిటీ ఓట్లు : 4702

సమీప ప్రత్యర్థి : భూక్య జాన్సన్ రాథోడ్

---

# దుద్దిళ్ల శ్రీధర్ బాబు



నియోజక వర్గం : మంథని

జిల్లా : పెద్దపల్లి

మెజారిటీ ఓట్లు : 31380

సమీప ప్రత్యర్థి : పుట్ట మధు

---

# ఎమ్ ఎస్ రాజ్ కుమార్



నియోజక వర్గం : రామగుండం

జిల్లా : పెద్దపల్లి

మెజారిటీ ఓట్లు : 56794

సమీప ప్రత్యర్థి : కోరుకంటి చందర్

# సి హెచ్ విజయరమణారావు



నియోజక వర్గం : పెద్దపల్లి

జిల్లా : పెద్దపల్లి

మెజారిటీ ఓట్లు : 55108

సమీప ప్రత్యర్థి : దాసరి మనోహర్ రెడ్డి

---

# ఆది శ్రీనివాస్



నియోజక వర్గం : వేములవాడ

జిల్లా : రాజన్న సిరిసిల్ల

మెజారిటీ ఓట్లు : 14581

సమీప ప్రత్యర్థి : చల్మెడ లక్ష్మీ నరసింహారావు

---

## పట్లోల్ల సంజీవరెడ్డి

నియోజక వర్గం : నారాయణ్ ఖేడ్

జిల్లా : సంగారెడ్డి

మెజారిటీ ఓట్లు : 6547

సమీప ప్రత్యర్థి : మహారెడ్డి భూపాలరెడ్డి



---

## దామోదర్ రాజ నరసింహ

నియోజక వర్గం : ఆందోల్ (ఎస్సీ)

జిల్లా : సంగారెడ్డి

మెజారిటీ ఓట్లు : 28193

సమీప ప్రత్యర్థి : చంటి క్రాంతి కిరణ్



---

## పొన్నం ప్రభాకర్

నియోజక వర్గం : హుస్నాబాద్

జిల్లా : సిద్ధిపేట

మెజారిటీ ఓట్లు : 193444

సమీప ప్రత్యర్థి : వొడితల సతీష్ కుమార్



## మందుల శామ్యూల్



నియోజక వర్గం : తుంగతుర్తి (ఎస్సీ)

జిల్లా : సూర్యాపేట

మెజారిటీ ఓట్లు : 51094

సమీప ప్రత్యర్థి : డా. గాదరి కిషోర్ కుమార్

---

## ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి



నియోజక వర్గం : హుజూర్ నగర్

జిల్లా : సూర్యాపేట

మెజారిటీ ఓట్లు : 44888

సమీప ప్రత్యర్థి : శానంపూడి సైదిరెడ్డి

---

## ఎన్. పద్మావతి రెడ్డి



నియోజక వర్గం : కోదాడ

జిల్లా : సూర్యాపేట

మెజారిటీ ఓట్లు : 50655

సమీప ప్రత్యర్థి : బొల్లం మల్లయ్య యాదవ్

# అనుముల రేవంత్ రెడ్డి

నియోజకవర్గం : కొడంగల్

జిల్లా : వికారాబాద్

మెజారిటీ ఓట్లు : 31849

సమీప ప్రత్యర్థి : పట్నం నరేందర్ రెడ్డి



# బి. మనోహర్ రెడ్డి

నియోజకవర్గం : తాండూర్

జిల్లా : వికారాబాద్

మెజారిటీ ఓట్లు : 6583

సమీప ప్రత్యర్థి : పైలట్ రోహిత్ రెడ్డి



# టి. రామ్మోహన్ రెడ్డి

నియోజకవర్గం : పరిగి

జిల్లా : వికారాబాద్

మెజారిటీ ఓట్లు : 24013

సమీప ప్రత్యర్థి : కొప్పుల మహేశ్ రెడ్డి



## గడ్డం ప్రసాద్ కుమార్



నియోజక వర్గం : వికారాబాద్ (ఎస్సీ)

జిల్లా : వికారాబాద్

మెజారిటీ ఓట్లు : 12893

సమీప ప్రత్యర్థి : మెతుకు ఆనంద్

---

## టి మేఘారెడ్డి



నియోజక వర్గం : వనపర్తి

జిల్లా : వనపర్తి

మెజారిటీ ఓట్లు : 25320

సమీప ప్రత్యర్థి : సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

---

## రేవూరి ప్రకాశ్ రెడ్డి



నియోజక వర్గం : పరకాల

జిల్లా : వరంగల్

మెజారిటీ ఓట్లు : 7941

సమీప ప్రత్యర్థి : చల్లా ధర్మారెడ్డి

## దొంతి మాధవరెడ్డి

నియోజక వర్గం : నర్సంపేట

జిల్లా : వరంగల్

మెజారిటీ ఓట్లు : 18889

సమీప ప్రత్యర్థి : పెద్ది సుదర్శన్ రెడ్డి



---

## నాయిని రాజేందర్ రెడ్డి

నియోజక వర్గం : వరంగల్ వెస్ట్

జిల్లా : హనుమకొండ

మెజారిటీ ఓట్లు : 15331

సమీప ప్రత్యర్థి : దాస్యం వినయభాస్కర్



---

## కొండా సురేఖ

నియోజక వర్గం : వరంగల్ ఈస్ట్

జిల్లా : హనుమకొండ

మెజారిటీ ఓట్లు : 15652

సమీప ప్రత్యర్థి : ఎర్రబెల్లి ప్రదీప్ కుమార్ రావు



## కె ఆర్ నాగరాజు



నియోజక వర్గం : వర్ధన్నపేట (ఎస్సీ)

జిల్లా : హనుమకొండ

మెజారిటీ ఓట్లు : 19458

సమీప ప్రత్యర్థి : అరూరి రమేష్

---

## బీర్ల ఐలయ్య



నియోజక వర్గం : ఆలేరు

జిల్లా : యాదాద్రి భువనగిరి

మెజారిటీ ఓట్లు : 49636

సమీప ప్రత్యర్థి : గొంగిడి సునీత

---

## కుంభం అనిల్ కుమార్ రెడ్డి



నియోజక వర్గం : భువనగిరి

జిల్లా : యాదాద్రి భువనగిరి

మెజారిటీ ఓట్లు : 26201

సమీప ప్రత్యర్థి : పైళ్ల శేఖర్ రెడ్డి

# డి అనసూయ



నియోజకవర్గం : ములుగు (ఎస్టీ)

జిల్లా : ములుగు

మెజారిటీ ఓట్లు : 33700

సమీప ప్రత్యర్థి : బడే నాగజ్యోతి

---

# వాకిటి శ్రీహరి



నియోజకవర్గం : మక్తల్

జిల్లా : నారాయణపేట

మెజారిటీ ఓట్లు : 17525

సమీప ప్రత్యర్థి : చిట్టెం రాం మోహన్ రెడ్డి

---

# పర్ణిక చిట్టెం



నియోజకవర్గం : నారాయణపేట

జిల్లా : నారాయణపేట

మెజారిటీ ఓట్లు : 7951

సమీప ప్రత్యర్థి : ఎస్ రాజేందర్ రెడ్డి

# బి ఆర్ ఎస్ పార్టీ

## అనిల్ జాదవ్



నియోజక వర్గం : బోథ్ (ఎస్టీ)

జిల్లా : ఆదిలాబాద్

మెజారిటీ వోట్లు : 22800

సమీప ప్రత్యర్థి : సోయం బాపురావు

## దానం నాగేందర్



నియోజక వర్గం : ఖైరతాబాద్

జిల్లా : హైదరాబాద్

మెజారిటీ వోట్లు : 22010

సమీప ప్రత్యర్థి : విజయా రెడ్డి

## కాలేరు వెంకటేశ్




నియోజక వర్గం : అంబర్ పేట్

జిల్లా : హైదరాబాద్

మెజారిటీ వోట్లు : 24537

సమీప ప్రత్యర్థి : కృష్ణ యాదవ్

## ముఠా గోపాల్




నియోజక వర్గం : ముషీరాబాద్

జిల్లా : హైదరాబాద్

మెజారిటీ ఓట్లు : 26106

సమీప ప్రత్యర్థి : అంజన్ కుమార్ యాదవ్

---

## మాగంటి గోపీనాథ్



నియోజక వర్గం : జూబిలీ హిల్స్

జిల్లా : హైదరాబాద్

మెజారిటీ ఓట్లు : 16337

సమీప ప్రత్యర్థి : మహ్మద్ అజరుద్దీన్

---

## తలసాని శ్రీనివాస యాదవ్



నియోజక వర్గం : సనత్ నగర్

జిల్లా : హైదరాబాద్

మెజారిటీ ఓట్లు : 41827

సమీప ప్రత్యర్థి : మర్రి శశిధర్ రెడ్డి

## టి పద్మారావు



నియోజక వర్గం : సికింద్రాబాద్

జిల్లా : హైదరాబాద్

మెజారిటీ ఓట్లు : 45240

సమీప ప్రత్యర్థి : ఎ సంతోష్ కుమార్

## లాస్య నందిత



నియోజక వర్గం : కంటోన్మెంట్ (ఎస్సీ)

జిల్లా : హైదరాబాద్

మెజారిటీ ఓట్లు : 17169

సమీప ప్రత్యర్థి : శ్రీగణేష్ నారాయణ్

## పాడి కౌశిక్ రెడ్డి



నియోజక వర్గం : హుజురాబాద్

జిల్లా : కరీంనగర్

మెజారిటీ ఓట్లు : 16873

సమీప ప్రత్యర్థి : ఈటల రాజేందర్

## గంగుల కమలాకర్



నియోజక వర్గం : కరీంనగర్

జిల్లా : కరీంనగర్

మెజారిటీ ఓట్లు : 3163

సమీప ప్రత్యర్థి : బండి సంజయ్

## వాకిటి సునీతా లక్ష్మణా రెడ్డి



నియోజక వర్గం : నర్సాపూర్

జిల్లా : మెదక్

మెజారిటీ ఓట్లు : 8855

సమీప ప్రత్యర్థి : ఆవుల రాజిరెడ్డి

## వేముల ప్రశాంత్ రెడ్డి



నియోజక వర్గం : బాల్కొండ

జిల్లా : నిజామాబాద్

మెజారిటీ ఓట్లు : 4533

సమీప ప్రత్యర్థి : సునీల్ కుమార్ రెడ్డి

## పోచారం శ్రీనివాస రెడ్డి



నియోజక వర్గం : బాన్సువాడ

జిల్లా : నిజామాబాద్

మెజారిటీ వోట్లు : 23464

సమీప ప్రత్యర్థి : ఏనుగు రవీందర్ రెడ్డి

## సబితా ఇంద్రారెడ్డి



నియోజక వర్గం : మహేశ్వరం

జిల్లా : రంగారెడ్డి

మెజారిటీ వోట్లు : 26187

సమీప ప్రత్యర్థి : శ్రీరాములు యాదవ్

## దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



నియోజక వర్గం : ఎల్ బి నగర్

జిల్లా : రంగారెడ్డి

మెజారిటీ వోట్లు : 22305

సమీప ప్రత్యర్థి : సామ రంగారెడ్డి

## కాలే యాదయ్య



నియోజక వర్గం : చేవెళ్ల

జిల్లా : రంగారెడ్డి

మెజారిటీ ఓట్లు : 268

సమీప ప్రత్యర్థి : పామేన భీం భరత్

---

## అరికెపూడి గాంధీ




నియోజక వర్గం : శేరిలింగంపల్లి

జిల్లా : రంగారెడ్డి

మెజారిటీ ఓట్లు : 46552

సమీప ప్రత్యర్థి : జగదీశ్వర్ గౌడ్

---

## తొల్కంటి ప్రకాష్ గౌడ్



నియోజక వర్గం : రాజేంద్ర నగర్

జిల్లా : రంగారెడ్డి

మెజారిటీ ఓట్లు : 32096

సమీప ప్రత్యర్థి : తోకల శ్రీనివాస రెడ్డి

## తెల్లం వెంకటరావు



నియోజక వర్గం : భద్రాచలం (ఎస్టీ)

జిల్లా : భద్రాద్రి కొత్తగూడెం

మెజారిటీ ఓట్లు : 5719

సమీప ప్రత్యర్థి : పాదెం వీరయ్య

---

## డా. ఎం సంజయ్ కుమార్




నియోజక వర్గం : జగిత్యాల

జిల్లా : జగిత్యాల

మెజారిటీ ఓట్లు : 15822

సమీప ప్రత్యర్థి : టి. జీవన్ రెడ్డి

---

## కల్వకుంట్ల సంజయ్





నియోజక వర్గం : కోరుట్ల

జిల్లా : జగిత్యాల

మెజారిటీ ఓట్లు : 10305

సమీప ప్రత్యర్థి : ధర్మపురి అరవింద్

# కడియం శ్రీహరి



నియోజక వర్గం : స్టేషన్ ఘనపూర్ (ఎస్సీ)

జిల్లా : జనగామ

మెజారిటీ ఓట్లు : 7779

సమీప ప్రత్యర్థి : సింగపురం ఇందిర

# పల్లా రాజేశ్వర్ రెడ్డి



నియోజక వర్గం : జనగామ

జిల్లా : జనగామ

మెజారిటీ ఓట్లు : 15783

సమీప ప్రత్యర్థి : కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

# కె. విజయుడు



నియోజక వర్గం : అలంపూర్ (ఎస్సీ)

జిల్లా : జోగులాంబ గద్వాల్

మెజారిటీ ఓట్లు : 30573

సమీప ప్రత్యర్థి : సంపత్ కుమార్;

## బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



నియోజక వర్గం : గద్వాల్
జిల్లా : జోగులాంబ గద్వాల్
మెజారిటీ ఓట్లు : 7036
సమీప ప్రత్యర్థి : సరిత తిరుపతయ్య

## కోన లక్ష్మి



నియోజక వర్గం : సిర్పూర్
జిల్లా : కొమరం భీం ఆసిఫాబాద్
మెజారిటీ ఓట్లు : 22798
సమీప ప్రత్యర్థి : శ్యామ్ నాయక్

## బండారి లక్ష్మా రెడ్డి



నియోజక వర్గం : ఉప్పల్
జిల్లా : ఉప్పల్
మెజారిటీ ఓట్లు : 49030
సమీప ప్రత్యర్థి : మందుముల పరమేశ్వర్ రెడ్డి

## మాణిక్ రావు



నియోజక వర్గం : జహీరాబాద్ (ఎస్సీ)
జిల్లా : సంగారెడ్డి
మెజారిటీ ఓట్లు : 12790
సమీప ప్రత్యర్థి : ఆగం చంద్రశేఖర్

## మాధవరం కృష్ణారావు



నియోజక వర్గం : కూకట్ పల్లి
జిల్లా : ఉప్పల్
మెజారిటీ వోట్లు : 70387
సమీప ప్రత్యర్థి : బండి రమేష్

## కె పి వివేకానంద గౌడ్




నియోజక వర్గం : కుత్బుల్లాపూర్
జిల్లా : ఉప్పల్
మెజారిటీ వోట్లు : 85576
సమీప ప్రత్యర్థి : కూన శ్రీశైలం గౌడ్

## మర్రి రాజశేఖర రెడ్డి




నియోజక వర్గం : మల్కాజిగిరి
జిల్లా : ఉప్పల్
మెజారిటీ వోట్లు : 49530
సమీప ప్రత్యర్థి : మైనంపల్లి హనుమంతరావు

## చింతా ప్రభాకర్



నియోజక వర్గం : సంగారెడ్డి
జిల్లా : సంగారెడ్డి
మెజారిటీ వోట్లు : 8217
సమీప ప్రత్యర్థి : తూర్పు జయప్రకాశ్ రెడ్డి
(జగ్గారెడ్డి)

# ఛామకూర మల్లారెడ్డి



నియోజక వర్గం : మేడ్చల్

జిల్లా : ఉప్పల్

మెజారిటీ ఓట్లు : 33419

సమీప ప్రత్యర్థి : తోటకూర వజ్రేశ్ యాదవ్

# కల్వకుంట్ల తారక రామారావు



నియోజక వర్గం : సిరిసిల్ల

జిల్లా : రాజన్న సిరిసిల్ల

మెజారిటీ ఓట్లు : 29687

సమీప ప్రత్యర్థి : కె కె మహేందర్ రెడ్డి

# గూడెం మహీపాల్ రెడ్డి



నియోజక వర్గం : పటాన్ చెరు

జిల్లా : సంగారెడ్డి

మెజారిటీ ఓట్లు : 7091

సమీప ప్రత్యర్థి : కాట శ్రీనివాస్ గౌడ్

# కొత్త ప్రభాకర్ రెడ్డి




నియోజక వర్గం : దుబ్బాక

జిల్లా : సిద్ధిపేట

మెజారిటీ ఓట్లు : 53513

సమీప ప్రత్యర్థి : రఘునందన్ రావు

## టి హరీష్ రావు



నియోజక వర్గం : సిద్ధిపేట

జిల్లా : సిద్ధిపేట

మెజారిటీ ఓట్లు : 82308

సమీప ప్రత్యర్థి : పూజల హరికృష్ణ

## కె చంద్రశేఖరరావు




నియోజక వర్గం : గజ్వేల్

జిల్లా : సిద్ధిపేట

మెజారిటీ ఓట్లు : 45031

సమీప ప్రత్యర్థి : ఈటల రాజేందర్

## గుంటకండ్ల జగదీశ్ రెడ్డి



నియోజక వర్గం : సూర్యాపేట

జిల్లా : సూర్యాపేట

మెజారిటీ ఓట్లు : 4606

సమీప ప్రత్యర్థి : రాంరెడ్డి దామోదర రెడ్డి

## బి జె పి పార్టీ



**పాయల్ శంకర్**

ఆదిలాబాద్

మెజారిటీ వోట్లు : 22800



**రాజా సింగ్**

గోషామహల్

మెజారిటీ వోట్లు : 21457



**ధన్ పాల్ సూర్యనారాయణ**

నిజామాబాద్ అర్బన్

మెజారిటీ వోట్లు : 15387



**పైడి రాకేష్ రెడ్డి**

ఆర్మూరు

మెజారిటీ వోట్లు : 29669



**కాటిపల్లి వెంకటరమణారెడ్డి**

కామారెడ్డి

మెజారిటీ వోట్లు : 5156



**పాల్వాయి హరీష్ బాబు**

సిర్పూర్

మెజారిటీ వోట్లు : 3088



**రామారావు పటేల్**

ముథోల్

మెజారిటీ వోట్లు : 23999



**మహేశ్వర్ రెడ్డి**

నిర్మల్

మెజారిటీ వోట్లు : 50703

## ఎమ్ ఐ ఎమ్ పార్టీ



**అహ్మద్ అబ్దుల్లా బలాలా**

మలక్ పేట


మెజారిటీ వోట్లు : 26106



**మహ్మద్ మాజిద్ హుస్సేన్**

నాంపల్లి

మెజారిటీ వోట్లు : 2037



**కౌసర్ మొహియుద్దీన్**

కార్వాన్

మెజారిటీ వోట్లు : 41986



**మీర్ జుల్ఫీకర్ అలీ**

చార్మినార్

మెజారిటీ వోట్లు : 22853



**అక్బరుద్దీన్ ఒవైసి**

చాంద్రాయణ గుట్ట

మెజారిటీ వోట్లు : 81660



**జాఫర్ హుస్సేన్ మెరాజ్**

యాకుత్ పుర


మెజారిటీ వోట్లు : 878



**మహ్మద్ ముబీన్**

బహదూర్ పుర

మెజారిటీ వోట్లు : 67025



**కూనంనేని సాంబశివరావు**

కొత్తగూడెం

మెజారిటీ వోట్లు : 26547

# తప్పు చేశానా?

## ఎలెక్ట్రాన్




పెద్ద పరీక్షలు దగ్గర పడ్తున్నాయి. అయినదానికీ కానిదానికీ ఆకతాయి మూకలు గొడవలు లేవదీసిన కారణంగా, ఏడాది మొత్తంమ్మీద పదిహేనుసార్లు ఒకటీ రెండూ, మూడేసి రోజులు కళాశాల మూత-పడ్డకారణంగా, ఉపన్యాసకులు పాఠ్యప్రణాళికను తూతూ మంత్రంగా కానిచ్చేశారు.




నేనూ, మరికొందరు విద్యార్థులం వెళ్ళి కళాశాల ప్రధానోపాన్యాసకులైన గిరిబాబుగారికి మొరపెట్టుకొన్నాం. ఆయన విద్యార్థులకు సరిగా అర్థంకాని పాఠ్యాంశాలను, ఉదయ సాయంత్రాలలో, శనాదివారాల్లో అదనపు తరగతులు తీసుకొని, తిరిగి చెప్పవలసిందిగా ఉపన్యాసకుల్ని ఆదేశించాడు. కొంతమంది ఉపన్యాసకులు సంసిద్ధతను వెంటనే తెలియజేశారు. కొందరు బిరుసు తలకాయలు కళాశాల అధ్యక్షులవారి ఆజ్ఞల్ని ముందు బహిరంగంగా తిరస్కరించి, తర్వాత ఆయన అధికారస్వరంతో హెచ్చరించడంతో ముభావంగా స్వీకరించి, తర్వాత మళ్ళీ తూతూ మంత్రాలలో పునఃశ్చరణ చేసేశారు. అయితే ఆ క్లాసులకి వెళ్లింది నాలాంటి బుద్ధిలేనివారే.

ప్రభుత్వంవారు సకాలంలో అచ్చుపుస్తకాల ముద్రణ చేపట్టని కారణంగా, రాష్ట్రమంతటా లభ్యమైన పుస్తకాల శాతం అరవై మాత్రమే. కళాశాల గ్రంథాలయంలో ప్రతి పాఠ్యాంశం మీద ఉన్న నాలుగైదు పుస్తకాలకోసం మేము ఆరాట



పడడం జరిగింది. మాలో మేము ఒక ప్రణాళిక ప్రకారమూ వంతులవారీగా పుస్తకాలు తీసుకొని, గ్రంథాలయంలోనే పొద్దువాలే వరకూ కూర్చుని సంక్షిప్తాలు వ్రాసుకోవడం మొదలు పెట్టాం. అయితే అల్లరిమూక కుర్రాళ్ళు కొంతమంది లైబ్రరీలోని పుస్తకాల్లోని ముఖ్యమైన పేజీలని చింపిపారేశారు. గ్రంథాలయాధికారి గురుమూర్తిగారు, ఆకతాయి విద్యార్థులమీద తగు చర్య తీసుకోవాల్సిందిగా ప్రిన్సిపాల్ గిరిబాబు గారికి ఫిర్యాదు చేశాడు. “పేజీలు చిరగడానికి ముందు ఆయా పుస్తకాల్ని ఏయే విద్యార్థులు తీసుకొన్నదీ, వివరాలు తెలపనిదే ఎలా చర్య తీసుకోగలను? ఒకవేళ తీసుకొన్నా ఆయా విద్యార్థులు గ్రంథాలయ నియమాల ప్రకారం 50 శాతం పుస్తకధర చెల్లించి చేతులు దులిపేసుకొంటారు. ఆ శిక్ష విధించడానికి మీకూ అర్హత ఉంది. మీకు అభ్యంతరమైతే, నాకు పేర్లు చెప్పండి. నేను చర్య తీసుకొంటాను,” అని గిరిబాబు గారు చెప్పారు. గురుమూర్తిగారు ఆ వివరాలు చెప్పలేక బుద్ధిమంతులుగా చలామణీ అయ్యే మా విద్యార్థుల గుంపులోనే ఎవరో చింపేసి ఉంటారని ఒక విసురు విసిరి, మామీద అపనింద వేశాడు.

ఉపన్యాసకవర్గంలో ఉండే రాజకీయాలు మా విద్యార్థులకు తెలియకనా? గిరిబాబు గారికి వ్యతిరేకంగా పనిచేసే ఉపన్యాసకుల, కళాశాల ఇతర పాలనా సిబ్బంది సమూహంలో గురుమూర్తిగారు ఒకాయన. ఒక సంస్కృతాంధ్రభాషా పండితుడు కళాశాలాధ్యక్షుడిగా, ఉండడం చాలామంది ఉపన్యాసకులకి ఇష్టం లేదు. పరిష్కారంలేని సమస్యల్ని సృష్టించి ఆడిపోసుకోవడం వారికి తెలిసిన నీతి.

గిరిబాబు గారికి మేము నిర్దోషులమని తెలుసు. గత్యంతరం లేక గ్రంథాలయాన్ని మూసివేస్తున్నట్లుగా గ్రంథాలయం తలుపులమీదా, కళాశాల సమాచార ఫలకం మీదా పత్రాలు అతికింపచేశాడు. ఈ చర్య ముందస్తుగా సాయంకాలపు స్థానిక పత్రికల్లోనూ, ఆ మర్నాడు రాష్ట్ర దిన పత్రికల్లోనూ ప్రముఖమైన వార్తగా, గిరిబాబుగారి అసమర్థతకు నిదర్శనంగా ప్రచురించ బడింది.

గురు మాధవరావు మాఊరి పురపాలక సంఘ అధ్యక్షుడు. ఆయన

గారి ఆఖరి పుత్రుడు గురు అంబికానాథ్ ఉరఫ్ అంబిగురు నా సహాధ్యాయుడు. అంతేకాక కళాశాల విద్యార్థిసంఘ అధ్యక్షుడు. నా వెనక బెంచీమీదే కూర్చునేవాడు. ఈ గురులు రాజకీయాల్లో చాలా ప్రముఖులు. ఓటు గుంపుల నాయకులు, దళారులు.

పరీక్షా ప్రణాళికలు విడుదలయి, ప్రవేశానుమతులు, జారీచేయబడ్డాయి. అక్షరక్రమంలో అంబిగురు పేరూ, నాపేరూ పక్కపక్కనే కావడం మూలాన హాల్ టికెట్లు కూడా అదే క్రమంలో వచ్చాయి. గ్యాలరీ హాల్లో వెనక బెంచీలో అతగాడి, నెంబరూ, ముందు వరసలో నా నెంబరు అతికించబడ్డాయి. మొదటి రోజు పరీక్షనాడు నేను రాసిన పేజీలను వాడికి కనబడేటట్లు ఓ పక్కగా జరిగి కూర్చోమని వెనకనుంచి తన ఆరికాలివేళ్ళతో గోకుతూ పైకి తెలియకుండా నానా హింసాపెట్టి నా ధ్యానని చెడగొట్టాడు. చివరికి వాడే ఒక చిన్న కాగితం ముక్కమీద "బయటకి రా, నీ పని చెబ్తా" అని వ్రాసి నా ముందు పడేశాడు.

దాన్ని నేను మౌనంగా నా పేపరు కింద దాచి పక్కగా జరిగాను. పేపరు నేనో అరగంట ముందుగా పూర్తిచేయగలిగినా కావాలనే నెమ్మదిగా వ్రాసాను. అంబిగురు ఏ మాత్రం కాపీ చేయకలిగాడో నాకు తెలియదు.

ఆ రోజు పరీక్ష అయిన వెంటనే అందరం బిలబిలా వరండాలోకి వచ్చేశాం. కనీసం ధన్యవాదాలైనా చెప్పకుండా అంబిగురు స్నేహితులతో సంతోషంగా వెళ్లిపోయాడు.

ఆ మర్నాటినుంచి పరిశీలకులు ఏరోజుకారోజు మారుతూనే ఉన్నారు. నేను అన్ని పరీక్షల్నీ కాస్త పక్కకి జరిగే రాశాను. అంబిగురు ధీమాగా కాపీ కొడ్తూనే ఉన్నాడు. పరిశీలకులు మా వైపు అసలు రానేలేదు. రెండునెలల తర్వాత పరీక్షా ఫలితాలు వచ్చాయి. మా యిద్దరి పరీక్షలు తప్పాయి.

గిరిబాబుగారు నన్ను పిలిపించి "నువ్వు పరీక్ష తప్పడమేమిటి? ఇదెలా జరిగింది?"అని ప్రశ్నించారు.

జరిగిన సంగతి వివరించాను. తర్వాత అన్నాను. "పరీక్షహాల్లోనే గొడవచేస్తే మిగిలిన విద్యార్థుల ధ్యాసచెడ్తుంది. ఆ రోజునే వచ్చి మీకు చేబ్తే మీరు ఇరుకులో పడేవారు. ఎందుకంటే అంబిగురు అందరూ పరిశీలకుల్నీ కొనేశాడన్న సంగతి నాకు తెలిసింది. పరీక్షల సమయంలో బయటనుంచి వచ్చిన పరిశీలకులు మీకు సహకరించరు. నేను సమాధానాలు సరిగానే రాశాను సర్! కానీ మార్జిన్ లో ప్రశ్నల నెంబర్లని తప్పుగా వేశాను. పేపర్లని దిద్దేవారికి మా యిద్దరి సమాధాన పత్రాల్లోనూ ఎవరిదో ఒకరిది ఖచ్చితంగా కాపీ అని తెలుస్తుంది సర్! అందుకనే వాడికి బుద్ధిచెప్పాలని నా పరీక్ష పోగొట్టుకొన్నాను. అయినా మీరు నా కోసం విచారించకండి. సెప్టెంబర్ పరీక్షల్లో మొదటి తరగతిలోనే డిగ్రీ సాధిస్తాను సర్! అయినా నేను పోస్ట్ గ్రాడ్యుయేషన్ చెయ్యదలచుకోలేదు. ఉమ్మడి కుటుంబవ్యవస్థలో మాకున్న భూముల్ని సాగు చెయ్యడానికి మా పెదనాన్నగారికి సహకరిస్తూ వ్యవసాయ రంగంలోకి దిగమని మా యింట్లో అందరూ ఎప్పట్నుంచో చెబుతోనే ఉన్నారు," అని ఆయనకి నమస్కారం చేసి, బయటకు వచ్చాను.

ఆ సాయంత్రం అంబిగురు నన్నుకాలరు పట్టుకొని నిలదీశాడు. "నన్నేం చెయ్యమన్నావ్? నువ్వు మక్కీకి మక్కీ కాపీ కొట్టకుండా కనీసం కాస్త మార్చి రాస్తే ఇద్దరం గట్టెక్కిపోయేవాళ్లం. ఇప్పుడు నువ్వు నన్ను తన్నినా పర్వాలేదుకాని, ఊరెళ్ళిన నాన్నగారు తిరిగొస్తే ఏం సమాధానం చెప్పాలో తెలియక ఛస్తున్నాను," అన్నాను. అంబిగురు నా కాలరు విడిచి మౌనంగా వెళ్ళిపోయాడు. అంబిగురు నన్ను బెదిరించి తప్పుచేశాడు. ఆ బెదిరింపుకు లొంగి నేనూ తప్పు చేశాను. అయితే నేను చేసిన తప్పులో మెలిక పెట్టాను. ఇద్దరికీ కచ్చితంగా శిక్షపడింది.

# సుబ్రహ్మణ్య షష్టి



డా॥కె.రామానందం

తెలుగు సుబ్బరాయ షష్టి పండుగ. లోక కళ్యాణం కోసం జన్మించిన కుమారస్వామికి దేవసేనతో కళ్యాణం జరిగిన తిధి సుబ్బరాయ షష్టి. అందుకే ఈ పర్వం కళ్యాణకారకం. ఈ పండుగనాడు సుబ్రహ్మణ్యుని అర్చిస్తే చక్కని సంతానం కలుగుతుందంటారు. ఆ స్వామిని ఆరాధించి గ్రహ, సర్ప దోషాలనుండి బయటపడవచ్చు. 'శరవణ భవ' అనే మంత్రాన్ని జపించితేనే చాలు మనకు సమస్త శుభాలు కలుగుతాయి. స్వామిని సర్ప రూపంగానూ, వల్లీ దేవసేనా సమేతునిగానూ కూడా కొలుస్తుంటారు. భక్తులు శ్రద్ధతో, నిష్టగా జరుపుకునే పండుగ ఇది. ఈ పండుగనే కుమార షష్టి అని, గుహషష్టి అని, షణ్ముఖ షష్టి అని, కార్తికేయ షష్టి అని అంటారు.

సుబ్రహ్మణ్యుడు అంటే గొప్ప తేజస్సు కలవాడని అర్థం. ఆ సుబ్రహ్మణ్యుని ఆరాధనకు ఉత్కృష్టమైన తిధి సుబ్రహ్మణ్య షష్టి. భగవంతుడు వివిధ అవతారాలు దాల్చేందుకు లోక రక్షణయే ప్రధాన కారణం. సుబ్రహ్మణ్య స్వామి కూడా లోక రక్షణార్థమే జన్మించినట్లు పురాణాలు వెల్లడిస్తాయి.

పూర్వం తారకాసురుడు అనే రాక్షసుడు బలగర్వితుడై దేవతలను ప్రజలను హింసిస్తుండేవాడు. అప్పుడు దేవతలందరూ బ్రహ్మకు ఈ విషయం మొర పెట్టుకోగా, ''ప్రస్తుతం పరమశివుడు తపస్సు చేయుచున్నాడు. శివుడు తపస్సు మాని, పార్వతిని పరి-



ణయమాడునట్లు చేస్తే వారికి జన్మించే కుమారుడు తారకాసురుని అంతమొందిస్తాడు" అని పలికాడు. ఆ మాటలు విని దేవతలు శివుని తపస్సును భగ్నం కలిగించేందుకు మన్మధుడిని పంపగా శివుడు తన మూడో నేత్రం తెరుచుకొని కాముడిని దహించి వేస్తాడు. అయితే తారకాసురుడిని చంపటం తప్పనిసరి అని భావించిన శివుడు తనకు పరిచర్యలు చేస్తున్న పార్వతిని వివాహం చేసుకున్నాడు. సంభోగ సమయంలో ఆయన రేతస్సు క్రింద పడగా దానిని భూమి భరింపలేక అగ్నిలో వదిలివేసింది. అగ్ని దానిని భరించలేక గంగలో వదలగా, గంగ దానిని తన తీరంలో శరవనమునకు తోసింది. అక్కడే కుమారస్వామి జన్మించారు.

శరవనమున జన్మించినవాడైనందు వల్ల శరవణభవుడని కార్తికేయునికి పేరు. ఆ బాలుడిని కృత్తికలైన ఋషి భార్యలు రక్షించారు. ఆరు ముఖములు తక్కిన అవయవాలు (పన్నెండు చేతులు, పన్నెండు కళ్ళు, రెండు కాళ్లు) కలిగివున్న పిల్లవానికి పాలు ఇవ్వడానికి ఆరుగురు కృత్తికలు తమ స్తన్యాన్ని ఇచ్చి కాపాడారు. కనుక స్వామికి షణ్ముఖుడని,



కార్తికేయుడనీ పేరు వచ్చింది. కుమారస్వామికి ఆరు ముఖాలుండటం వల్ల షణ్ముఖుడని మనం అంటుండగా తమిళులు 'ఆర్ముగం' అని అంటుంటారు. శ`ర`వ`ణ`భ`వఅని అంటే ఆరు అక్షరాలే స్వామికి ఆరు ముఖాలు. అలాగే ఊర్ధ్వ త్రిభుజమూ, అధోముఖ అధోముఖ త్రిభుజము కలిస్తే ఏర్పడే ఆరు కోణాలే యంత్ర షణ్ముఖుడు. చాలామంది ఈ ఆరు ముఖాలు ఆరు ఋతువులని, పన్నెండు చేతులు, పన్నెండు మాసాలని, రెండు పాదాలు ఉత్తర దక్షణాయాలని అంటుంటారు. సంవత్సరమే కాలస్వరూపుడిగా కాల షణ్ముఖుడు. మరో కోణంలో ఆయన ఈ దేహంలోని కుండలినీ శక్తి ప్రతిరూపం. స్వామిని అగ్నిస్వరూపంగా భావించే శాక్తేయులు. సుబ్రహ్మణ్య షష్టి నాడు అగ్నిని ఆరాధిస్తారు. కొంతమంది బ్రహ్మచారి పూజ చేసి, అతనికి అన్నదానంతో పాటు వస్త్ర దానం చేస్తారు. ఈ ఆచారాన్ని శైవులలో ఎక్కువగా చూడవచ్చు. మంత్రగాళ్ళు ఈ రోజున స్కందుని పూజించి మంత్రాన్ని వశ్యం చేసుకునే శక్తిని పొందుతారు.

కానీ దేశంలోని పలు ప్రాంతాల్లో ఈ పర్వదినాన సర్పపూజ ఆచారంగా కొనసాగుతూ వస్తుంది. సర్పం జ్ఞాన వైరాగ్యాలకు చిహ్నం. ఈ కారణంగానే పరమశివుడు వీటిని ఆభరణాలుగా ధరించి పన్నగభూషణినిగా ప్రఖ్యాతి చెందాడు. ఈ పన్నగాలు ఎవరో కాదు, సుషుమ్నా నాడీ రూపంలో నున్న షణ్ముఖుని విభూతి రూపాలే! ఈ కారణంగానే షష్ఠినాడు సర్ప పూజ చేయడం

ఆచారమైంది.

సర్ప రూపం పొందిన కథ: కైలాసంలో మహోన్నత సర్వజ్ఞ పీఠం. వ్యాఘ్ర చర్మంపై శివపార్వతులు ఆసీనులై ఉన్నారు. వారి ఒడిలో వేదాంత ఫలరూపడైన కుమార, గణనాథులు కూర్చుని ఉన్నారు. శ్రీహరి, బ్రహ్మాదులంతా సభలో పాల్గొన విచ్చేశారు. ఆ మహాసభలో బ్రాహ్మగారు వేద స్వస్తి చేస్తూ శివపార్వతులను గౌరవంగా తిలకిస్తూ, పారవశ్యంలో ఆలపిస్తున్న 'శృతిగళానికి' 'ఆగు' అన్న హెచ్చరిక ఆటంకం కలిగించింది. శివుని అంకంపై కూర్చున్న ఐదు రోజులు కుమారుని నుంచి వచ్చిందా తీవ్ర ధ్వని. శివుడు "వత్సా ఎందుకు ఆపమన్నావు" అని తన కుమారుణ్ణి లాలనగా అడిగాడు. తండ్రీ! ఇతడు వేదం తప్పు. స్వరంతో పలికాడు అన్నాడు కుమారస్వామి. మరి ఎలా పలకాలి? అని ప్రశ్నించిన తండ్రి కుమారస్వామి వెంటనే ఆరడుగుల సర్పాకారం ధరించాడు. బుసలు కొట్టే ధ్వని చేస్తూ, ఆ వేద గానాన్ని సుస్వరంగా గానం చేశాడు, సభ పారవశ్యంలో మునిగిపోయింది. బ్రహ్మంగారి ముఖం అవనీతం అయ్యింది.



ఆ స్వరం పలకాల్సి వస్తే, అనేక దంతాల మానవ ముఖం సరిగ్గా వినిపించలేదు. అందుకే కుమారస్వామి సర్పాకృతిని ధరించాడు. లోపల నుంచి వాయువు దంతాలకు తగలకుండా వెలువరించాడు. ఒకే సమయంలో ఉదాత్త, అనుదాత్త, స్వరితాలను పలుకగలిగే రెండు పడగలతో వెంట వెంటనే ఆ స్వరగానం చేసి అందరిని ఆశ్చర్యపరిచాడు. స్వామికి సుబ్రహ్మణ్యడన్న బిరుదునామం ఏర్పడిరది. వేదంలోని స్వరాన్ని బ్రహ్మణ్యం అని ఆ వేద స్వరానికి భంగం లేకుండా మంచి స్థితిని కల్పించాడు. కనుక సుబ్ర-



హ్మణ్యుడన్న నామం స్థిరపడిరది.

''సేనా విదారక స్కంధ మహాసేన మహాబల

రుద్రో మాగ్నిజ షడ్వక్త్ర గంగా గర్భా నమోస్తుతే''

రాక్షస సైన్యాన్ని నశింప చేసిన వాడా! శరవణ తటాకము నుండి ఒడ్డుకు జారిన వాడా! గొప్ప సైన్యాన్ని నిరంతరం అదుపు జేస్తూ రక్షణగా ఒడ్డుకు జారిన వాడా! గొప్ప సైన్యాన్ని నిరంతరం అదుపుజేస్తూ రక్షణగా ఉంచుకునేవాడా! సాటిలేని శక్తి సామర్థ్యములు గలవాడా! శంకరునకు పార్వతికి, అగ్నికి కుమారుడైనట్టి వాడా! గంగాదేవి గర్భవాసం చేసినట్టు వాడా! షణ్ముఖా! నీకు నమస్కారం.

స్వామి అనే పదం అందరి దేవతలకు వర్తించినా, అది సుబ్రహ్మణ్య స్వామికి మాత్రమే అనువర్తిస్తుంది. అమరకోశంలో 'స్వామి' అనే పదానికి దేవసేనాధిపతి, శూర:, స్వామి గజముఖానుజ: అని శ్రీ సుబ్రహ్మణ్యుని గూర్చి చెప్పిన పదాలలో ఉపయోగింపబడి ఉంది. స్వామి అన్నా నామధేయం ఆయనదే.

శ్రీ సుబ్రహ్మణ్యుడు శివతేజం వల్ల పుట్టినవాడు, అంటే ఒక రకంగా స్వామి అగ్నిస్వరూపుడు. ఇందువల్లనే కుమార స్వామికి 'అగ్నిధరుడు' అని పేరుంది. కుజుడు పురుషత్వానికి ప్రతీక. కాబట్టి పిల్లలు లేనివారుకు కుమారస్వామిని పూజిస్తే సంతాన వతులవుతారు. జ్ఞానానికి ప్రతీక, జ్ఞానాన్ని సంస్కృతంలో 'సుబ్రహ్మ' అనంటారు. ఈ కారణంగా స్వామి సుబ్రహ్మణ్యస్వామిగా వినుతికెక్కాడు. స్వామివారి జన్మరాశైన వృశ్చికం మొదలు జన్మ లగ్నమైన మేషం వరకు లెక్క చేస్తే ఆరు రాశులు వస్తాయి. ఈ ఆరు రాశులే మన దేహంలోని షట్ చక్రాలకు ప్రతిరూపాలు. వృశ్చిక రాశి తోక అయితే, మేషరాశి పాము శీర్షం. ఈ విధంగా స్వామి 'కుండలినీ పతి'గా పేరుగాంచాడు.

భవిష్యత్ పురాణం ప్రకారం సుబ్రహ్మణ్యుడు దేవసేనాధిపతిగా ఐదు రోజులు భీకరమైన పోరాటం సాగించి ఆరవ రోజు యుద్ధంలో తారకాసురాది రాక్షసులను సంహరించి పదునాల్గు భువనాలకు సంతోషాన్ని కలిగించాడు. ఆయన అసాధారణ శక్తి సామర్థ్యాలను త్రిమూర్తులు, ముక్కోటి దేవతలు కొనియాడా-

రు. శ్రీ స్వామి వారు లోక సంరక్షణార్థమునకు శాంతి స్థాపనకు చేసిన కృషికి గుర్తింపుగా మార్గశిర శుద్ధ షష్టి ఆయన జన్మదినంగా పరిగణించి, వేడుకలు జరుపుకుంటారు. ఈ వేడుకలు కొన్ని ప్రాంతాలలో మార్గశిర శుద్ధ పాడ్యమి నుండి షష్టి వరకు నిర్వహిస్తారు.

శ్రీ వేదవ్యాస భగవానులు షష్టి ప్రాముఖ్యతను తెలియజేస్తూ షష్టి మహా తిథి అన్నారు. ఆ పర్వదినాన ఉపవాసముండి షణ్ముఖుని పూజించి బ్రహ్మచారికి వస్త్ర దానం ఇచ్చి భోజనం పెట్టి ఆనందింప చేయాలి. కొందరు భక్తులు సర్పాకారంగా ఆరాధించి పుట్టలో పాలు పోస్తారు. కుజ దోషమున్నవారు ఆరోజున ఉపవాసముండి సర్పదేవతను ప్రార్థించి పుట్టలో పాలు పోసి తమ దోషాలను పోగొట్టమని శ్రీస్వామిని వేడుకుంటారు. కుజునకు అధిష్టాన దేవత శ్రీ సుబ్రహ్మణ్యస్వామి. ఆయనను సేవిస్తే తప్పక సంతాన ప్రాప్తి కలుగుతుంది.

శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారు జ్యోతులలోకెల్లా జ్యోతిర్మయైన పరంజ్యోతి, ఆత్మ స్వరూపుడు. షణ్మతాలకు అధిపతి. గణపతిని ప్రధానంగా ఉపాశించునది గాణపత్యము, సూర్యుని ఉపాశించినది సౌరము, అంబికను ఉపాశిస్తే అది శాక్తము, శివోపాశన శైవము, శ్రీమహావిష్ణువు ఉపాసన వైష్ణవము, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని పరమాత్మ అని ఉపాశించడం కౌమారం.

ఈ షణ్ముఖాలలోను ముఖ్యమైనది అగ్ని ఆరాధన. అగ్ని కార్యమైన ఔపాసనకు శ్రీ సుబ్రహ్మణ్యుడు అది దేవత. అందువలన ఆయనను వదిలిపెట్టి తక్కిన ఐదుగురు గణపతి, సూర్యుడు, శ్రీ మహావిష్ణువు, ఈశ్వరుడు, అంబికలను పంచాయతన పూజలో ఆరాధిస్తున్నాము. పూజ ప్రారంభములో వెలిగించే దీపంలోనూ స్వామికి ఇచ్చే హారతిలోనూ సుబ్రహ్మణ్యుడు ప్రకటితమవుతుంటాడు. వైదిక కర్మలలో హోమం ప్రధానమైనది. షణ్ముఖుని దేవతా విశేషములతో అగ్నిస్వరూపుడు. బయట అగ్నిస్వరూపుడు, ఆత్మస్వరూపాన గుహుడు ఆయనకు అగ్నిభూః, గుహః అనే పేరుంది.

స్కందుడన్నా పేరు కూడా శ్రీ స్వామివారికి ప్రసిద్ధమైనది. స్కన్యమైన (జారిన) వాడు స్కందుడు. శివుని ఆత్మ జ్యోతి నుండి ఆవిర్భవించిన ఆరు జ్యోతుల స్వరూపమే శ్రీ సుబ్రహ్మణ్యుడు. స్కందునడను పేరు మనసులో ఉంచుకొని శ్రీ వ్యాసుల వారు స్కంద పురాణాన్ని రచించారు.

శివ శక్తులు మాతాపితులుగా వేర్వేరు కాక అర్ధనారీశ్వర రూపంలో కలిసి ఉన్నారు. సత్ పరమేశ్వరుడు కాగా చిత్ అంబిక. ఈ సత్ చిత్ రెండూ ఏకం కాగా ఆనందం ఉద్భవించింది. శివమనే మంగళం, అంబిక అనే కారుణ్యం కలిసిన రూపమే శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరుడు. ఆయన గంగా తనయుడగుటచే అమృతం వలె చల్లదనం నిచ్చే స్వభావం కలదు. తిథులలో ఆరవది షష్టి. ఆయన జన్మతిథి కూడా అదే. అందుకే ఆయనను షడాననుడు అనగా ఆరు ముఖాలు కలవాడు. ఆయన మంత్రం షడక్షరి. 'శరవణభవ' ఇది మిక్కిలి మహిమాన్వితమైనది. కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యములను ఆరు దుర్గుణాలను నశింపజేసి విజ్ఞానవంతులుగ రూపొందినట్టిది. ఇహపర సుఖదాయకమైనది. పూర్వజన్మలో సనత్కుమారుడుగ జన్మించిన బ్రహ్మ మానస పుత్రుడు, నిరంతరం తపస్సమాధిలో వుంటూ ఈ సృష్టిలోనే దేనినీ భేద భావంతో చూడక వేద మూర్తిగా భాసించాడు.

# సాహితీ విశారదుడు, ప్రసంగ ప్రహ్లాదుడు గన్నమరాజు గిరిజామనోహరబాబు



తుమ్మూరి రాంమోహనరావు

శ్రీ పంచాక్షరి మంత్రరాజ నిలయా శ్రీబాలబ్రహ్మేశ్వరా!
నీ పాదంబుల భక్తి సేయుటకునై నిశ్చింతగానుంచి దు
ర్వ్యాపారంబుల మాన్పి నీదు కృపచే వర్ధిల్లగా జేసి, నన్
కాపాడంగదవయ్య యాత్మనిలయా! కైలాసవాసా ! శివా!

అని ఆ గిరిజామనోహరుడైన కైలాసవాసు డు, తాను జన్మించిన గ్రామం అలంపురంలోని దేవాలయం లోని ప్రధాన దైవమైన శ్రీ బాలబ్రహ్మేశ్వరస్వామి రూపంలో వెలసినశివుణ్ని కొలిచే స్తుతిలోనే తన అంతరంగం లోని భావాన్ని తెలిపే గిరిజామనోహరబాబుగారు కవి, రచయిత, నటుడు, ప్రసంగకర్తనే గాక వరంగల్లు లోని సహృదయసాహిత్య సంస్థ ప్రధాన కార్యకర్త.

సాహిత్యప్రసంగం అనగానే రెండు తెలుగు రాష్ట్రాల తెలుగు సాహితీపరుల కు ముందుగా గుర్తుకు వచ్చే ఏకైకవ్యక్తి అనడంలో సందేహం లేదు. అప్పటి కప్పుడుసాహిత్యానికి సంబం ధించిన ఏ విషయం మీదనైనా ,లేదా ఏ కవి గురించైనా మాట్లాడగలిగే వ్యక్తి ఎవరైనా ఉన్నారంటేఅది గన్నమరాజు గిరిజామనో హర్ బాబుగారే.

కొందరికి కొన్ని పరిస్థితులు అనుకూ లించి మార్గనిర్దేశనం చేస్తాయి. అలాఅనుకూలించిన పరిస్థితులను తన కనుగుణంగా మార్చుకుని, తనదైన మార్గంలోపరిణత సాహితీవేత్తగా రూపొందిన బాబుగారికి స్వగ్రామంలోనిఆలయంలోనెలకొల్పబడిన శ్రీబాలబ్ర హ్మేశ్వర సంస్కృత పాఠశాల విద్యార్థి కావడంపునాదిరాయి వంటిది.

దానికి పూర్వమే తండ్రి, అలంపురం ప్రముఖ వ్యక్తుల్లో ఒకరు,వృత్తిరీత్యా కరణంగా ఉన్నగన్నమరాజు రామేశ్వరరావుగారు ప్రవృత్తి రీత్యా సాహిత్యపరులు కావడంతో చిన్న నాటనేబాబుగారికి సుమతీ, వేమన, కుమార శతకాల పద్యాలు, పలు సంస్కృతశ్లోకాలు, దేవతాస్తుతులు నేర్పించి వారి ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసారు.

“మానవ చరిత్ర పురోగమనానికి మార్గ నిర్దేశం చేయగలిగిన శక్తి ,విశ్వసంస్కృతినివెలిగించగలిగిన శక్తి, కేవలం అక్షరానికి మాత్రమే ఉంది. విలువలకు పెద్దపీట వేసి, మానవత్వాన్ని పునాదిగా,మనిషి అభ్యున్నతి ధ్యేయంగా సర్వమానవా జాతినితీర్చగలిగేది అక్షరమే” నని విశ్వసించే ఈ అక్షరోపాసకుడు తన జీవితాన్ని సాహిత్య సేవకుఅంకితం చేసి జీవనయానం కొనసాగిస్తున్న అరుదైన

తెలుగులెంక.

గిరిజామనోహరబాబుగారికి ప్రాతః స్మరణీయులు జగమెరిగిన పండిత వరేణ్యులు కీ. శే. గడియారం రామకృష్ణ శర్మగారు.వీరుండే వీధిలోనే నాలుగిళ్ల అవతల ఉండే శర్మగారు వీరినాన్నగారికి సన్నిహిత మిత్రులు. ఊరి పిల్లల భవితకు మంచి బాటవెయ్యాలనే ఉద్దేశంతోసంస్కృత పాఠశాల నెలకొల్పారు. నాటి ఆంధ్ర సారస్వత పరిషత్తు ( ప్రస్తుతం తెలంగాణసారస్వత పరిషత్తు) సప్తమ వార్షికోత్సవాన్ని అలంపురంలో జరిపి పండిత దిగ్గజాలప్రశంసలు పొందడమే గాక , నాటి ఉపరాష్ట్రపతి డా .సర్వేపల్లి రాధాకృష్ణ గారిని సభకుఆహ్వానించి వారి అభినందనలు అందుకొన్నఘనులు గడియారం వారు గన్నమరాజు గారికి భవిష్యత్కాలంలో సాహిత్యకార్యక్రమాలకు చుక్కానిగా నిలిచారని చెప్పవచ్చు.

"చదివించిరి నను గురువులు
చదివితి ధర్మార్థ ముఖ్య శాస్త్రంబులు నే
చదివినవి గలవు పెక్కులు
చదువులలో మర్మ మెల్ల చదివితి తండ్రీ"

అంటాడు ప్రహ్లాదుడు పోతన భాగవతంలో .

గిరిజామనోహరబాబు గారికి అనేకమంది గురువులు లభించారు. ఈయన గురువులనుమెప్పించే శిష్యుడైనందున వారు ఈయన యెడల ప్రసన్నులై వారి వాత్సల్యంతో పాటువిద్యాప్రదానం గావించారు. చిన్న వయసులోనే వేదిక లెక్కించి ప్రసంగాలు చేయించారు.

సంస్కృత పాఠశాలలో అమరకోశం,శబ్దమంజరి, ధాతుమంజరి వల్లెవేయిస్తూ, పంచకావ్యాలు , ఇతరకావ్యాలు , వ్యాకరణాంశాలు బోధించిన కీర్తిశేషులు పంతంగివేంకటేశ్వర శాస్త్రిగారు, వేదపాఠాలు నేర్పిన కీర్తిశేషులు పాలెపు నరసింహ ఘనాపాఠి, పాణిని అష్టాధ్యాయిని సశాస్త్రీయంగా బోధించిన శ్రీ కురుకుంద( మామిడాల) సీతారామశాస్త్రిగారు,సాధారణ పాఠశాలలో తెలుగు బోధన చేసిన కీ.శే. వైద్యం సుబ్రహ్మణ్యశర్మగారు,కీ. శే. తిరుమల శ్రీనివాస్ శర్మ గారు ఇలా వీరి జీవితం లో ప్రతి దశలో వీరిని తీర్చిదిద్దిన గురువర్యుల చలువ వల్లనే తనకు తెలుగు భాష పై పట్టు కలిగిందని ఇప్పటికీవారిని నిత్యం స్మరించుకునే ఈ మహా విద్యార్థి నేటి విద్యార్థులకు ఆదర్శప్రాయుడని చెప్పక తప్పదు. పాఠశాలలో చదువుతున్న సమయంలో ఈయన ఆంధ్రభాషాసక్తిని గమనించిన గురువులు ఈయనకు గ్రంథాలయంలోని పుస్తకాలు చదివేందుకు పురికొల్పడంతో చందమామలు మొదలుకొనిఅనేక కథలపుస్తకాలు, ఇతర రచనలు చదవటంతో అధ్యనశీలత సద్వ్యసనంగా మారితదుపరి కాలంలో అటు ప్రాచీన కావ్యాలు ఇటు ఆధునిక రచనలు చదివి ఆకళింపుచేసుకుని ఏ సభలో ఎవరిని గురించి మాట్లాడవలసి వచ్చినా తడుముకోకుండ చెప్పగలధిషణ కలిగింది.

(మిగిలినది వచ్చే సంచికలో)


NT



RNI No. TELTEL/2011/39497 DECEMBER 2023 POSTAL NO. HSE/1043/2017-19
Date of Publication:1st December Date of Posting:8th December



Published, Edited and Printed by T Shanti at Flat No. 45058, Janapriya Utopia, Hyderguda, Attapur, Hyderabad-500048. Phone 9490571297 email: teega51@gmail.com , www.chaitanyam.net, Printed at Planographers, 5-8-300, Chirag Ali Lane, Abids, Hyderabad-500001